# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు

9th - HAPPY - ANNIVERSARY

సంవత్సరాల ప్రయాణం

సంపుటి : 10 సంచిక : 321 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శుక్రవారం 2 ఆగస్టు 2024 వెల : 5/-రూ॥

VOLUME :10 ISSUE : 321 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM FRI 2 AUGUST 2024 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


## అనంతపురం జిల్లాను సస్యశ్యామలం చేస్తాం

శ్రీశైలం పర్యటన అనంతరం ఉమ్మడి అనంతపురం జిల్లాకు వెళ్లిన సీఎం

గుండుమల గ్రామంలో పలువురు లబ్ధిదారులతో మాట్లాడిన వైనం

వారి సమస్యల పట్ల సానుకూల స్పందన

వివరాలు 2లో..



**పెన్ పవర్ డెస్క్:** వైకాపా ప్రభుత్వం అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసిందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు మండిపడ్డారు. అవినీతి, విధ్వంసం, అసమర్థ పాలనతో రాష్ట్రాన్ని నిర్వీర్యం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీసత్యసాయి జిల్లా మడకశిర మండలం గుండుమలలో నిర్వహించిన ప్రజావేదికలో పింఛను లబ్ధిదారులతో సీఎం ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ప్రజల ఆస్తులకు రక్షణగా ఉండాల్సిన వారే వైకాపా పాలనలో ఇష్టానుసారం దోపిడీ చేశారని విమర్శించారు. సర్వే రాళ్ల కోసం రూ.700 కోట్లు ఖర్చు చేసి వాటిపై కూడా ఫొటోలు వేయించుకున్నారని విమర్శించారు."ఐదేళ్లలో పేదలకు ఇళ్లు కట్టలేదు కానీ, రుషికొండలో ప్యాలెస్ కట్టారు. మేం పాలకులం కాదు.. సేవకులమని గుర్తించాలి. వాస్తవాలు తెలియాలని 7 శ్వేతపత్రాలు విడుదల చేశాం. ప్రజల ఆదాయం పెంచే కార్యక్రమాలు చేపడుతున్నాం. రాళ్ల సీమను రతనాల

## ఇలాంటి సమయంలో దేశమంతా వయనాడ్‌కు అండగా నిలబడాలి

వయనాడ్‌లో పర్యటించిన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ

నా తండ్రి చనిపోయినప్పుడు ఎంత బాధపడ్డానో ఇప్పుడూ అలాగే ఉందని వ్యాఖ్య

ఈ విషాదాన్ని చూసి ప్రతిఒక్కరూ బాధపడుతున్నారని వ్యాఖ్య

ఇక్కడి పరిస్థితులను పరిశీలించేందుకే వచ్చానన్న రాహుల్ గాంధీ



**పెన్ పవర్ డెస్క్:**వయనాడ్ జిల్లాలో కొండచరియలు విరిగిన ప్రాంతాల్లో, వరద ప్రభావిత ప్రాంతాల్లో లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తన తండ్రి చనిపోయినప్పుడు ఎంతగా బాధపడ్డానో ఇప్పుడు అంత బాధపడుతున్నానన్నారు. బాధితులకు అండగా ఉండేందుకే ఇక్కడకు వచ్చామన్నారు. తానొక్కడినే కాదని... ఈ విషాదాన్ని చూసి ప్రతి ఒక్కరూ బాధపడుతున్నారన్నారు. ఇది హృదయాన్ని కదిలిస్తోందన్నారు. ఇక్కడి పరిస్థితులు ఎలా ఉన్నాయో పరిశీలించేందుకే తాను వచ్చానన్నారు. చాలామంది కుటుంబ సభ్యులను కోల్పోయారు... ఇళ్లనూ పోగొట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారిని చూస్తుంటే గుండె తరుక్కుపోతోందన్నారు. తమవంతు సాయం కచ్చితంగా చేస్తామని హామీ ఇచ్చారు. బాధితులకు సాయం చేస్తున్న డాక్టర్లు, నర్సులు,

వివరాలు 2లో..

## ఏపీఎండీసీ మాజీ ఎండీ వెంకటరెడ్డిపై ఏసీబీ విచారణ



- వైసీపీ హయాంలో మైనింగ్ అక్రమాలు జరిగాయంటున్న కూటమి ప్రభుత్వం
- వెంకటరెడ్డిపై ఇప్పటికే శాఖాపరమైన విచారణ
- నివేదికను ఏసీబీకి పంపిన రాష్ట్ర ప్రభుత్వం
- ఇటీవల బదిలీ చేయగానే హైదరాబాద్ వెళ్లిపోయిన వెంకటరెడ్డి!

**పెన్ పవర్ డెస్క్:**కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గనుల శాఖపై ప్రత్యేక దృష్టి సారించింది. గనుల శాఖ ఫైళ్లు బయటికి పోకుండా ఏపీఎండీసీ కార్యాలయాన్ని సీజ్ చేసింది. వైసీపీ హయాంలో ఏపీఎండీసీ ఎండీగా వ్యవహరించిన వెంకటరెడ్డిపై రాష్ట్ర ప్రభుత్వం తాజాగా చర్యలకు ఉపక్రమించింది.

వివరాలు 2లో..

# ఎస్సీ వర్గీకరణపై సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నాం

ఎస్సీ వర్గీకరణ అంశంపై సుప్రీంకోర్టు తీర్పు... ఏపీ సీఎం చంద్రబాబు ఏమన్నారంటే...!

ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణ సబబేనన్న సుప్రీంకోర్టు

గతంలోనే తాను ఏ, బీ, సీ, డీ కేటగిరీలుగా వర్గీకరణ చేశానన్న చంద్రబాబు

సుప్రీంకోర్టు కూడా రిజర్వేషన్ల వర్గీకరణను ధృవీకరించిందని వెల్లడి

**పెన్ పవర్ డెస్క్:**ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ల ఉపవర్గీకరణపై సుప్రీంకోర్టు నేడు కీలక తీర్పు వెలువరించడం తెలిసిందే. దీనిపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. శ్రీశైలం వద్ద సున్నిపెంటలో ఇవాళ సాగునీటి వినియోగదారులతో ముఖాముఖి సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణపై అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు హర్షణీయమని, దీన్ని తాము స్వాగతిస్తున్నామని తెలిపారు. గతంలోనే వర్గీకరణ చేస్తూ ఏ, బీ, సీ, డీ కేటగిరీలు తీసుకువచ్చానని వెల్లడించారు. సామాజిక న్యాయం, జనాభా దామాషా ప్రకారం అందరికీ న్యాయం జరగాలని తాము మొదటి నుంచి చెబుతున్నామని, పార్టీ సిద్ధాంతం కూడా అదేనని చంద్రబాబు స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణను తాను ఆనాడే ప్రతిపాదించానని వెల్లడించారు. అందుకే 1996-97లో రామచందరరావు కమిషన్ వేసి, ఆర్థిక పరిస్థితులన్నీ అధ్యయనం చేసిన తర్వాత... ఏ, బీ, సీ, డీ కేటగిరీలుగా తానే



విభజించానని చంద్రబాబు వెల్లడించారు. ఆ తర్వాత కాలంలో వర్గీకరణ అంశం అనేక కోర్టులో విచారణకు వచ్చిందని, చివరికి సుప్రీంకోర్టులో నేడు ఏడుగురు జడ్జిల ధర్మాసనం వర్గీకరణ సబబేని ధృవీకరించిందని చంద్రబాబు వివరించారు. ఎన్నికల్లో టికెట్ల కేటాయింపులోనూ సామాజిక న్యాయం చేశామని చెప్పారు.

## ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు



**పెన్ పవర్ డెస్క్:**ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. వర్గీకరణ సమర్థనీ యమని పేర్కొంటూ దీనిపై రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కల్పిస్తూ ఆదేశాలు జారీ చేసింది. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోసం ఎస్సీ, వర్గీకరణ అవసరమని జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల ధర్మాసనం 6:1 నిష్పత్తితో తీర్పు వెలువరించింది. షెడ్యూల్డ్


వివరాలు 2లో..

## నేను కనిపిస్తేనే రేవంత్ రెడ్డికి కంటగింపుగా మారింది

ఎంతోమంది సీఎంలను చూశాం... వారంతా మహిళలను గౌరవించేవారన్న సబిత

రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నాయని ఆవేదన

కేసీఆర్‌ను తిట్టేందుకే అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తున్నారని విమర్శ



**పెన్ పవర్ డెస్క్:**తాను అసెంబ్లీలో కనిపిస్తేనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కంటగింపుగా మారిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆగ్రహం

వివరాలు 2లో..

## ప్రకృతి విపత్తును రాజకీయం చేయొద్దు



- వయనాడ్ వరదలకు రాహుల్ బాధ్యుడా..?
- వరుస రైలు ప్రమాదలకు, వందల సంఖ్యలో మరణాలకు బాధ్యులెవరు
- వాటికి బాధ్యత వహిస్తూ మోదీ, అశ్విన్ శ్రీ వైష్ణవ్ రాజీనామా చేయాలి

వివరాలు 2లో..

**పెన్ పవర్ డెస్క్:** వయనాడ్ దుర్ఘటనకు రాహుల్ గాంధీ కారణమన్నట్టు బీజేపీ ఎంపీ తేజస్వీయాదవ్ మాట్లాడడం దారుణమని పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ అన్నారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రకృతి విపత్తులను రాజకీయం చేయడం

## జగన్ ను కలిసిన వైసీపీ కార్పొరేటర్లు, నేతలు, కార్యకర్తలు...

తాడేపల్లిలో జగన్ కార్యాలయంలో సందడి

భారీగా తరలివచ్చిన వైసీపీ శ్రేణులు

అందరినీ కలిసి ఉత్సాహంగా మాట్లాడిన జగన్



**పెన్ పవర్ డెస్క్:**మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ జాతీయ అధ్యక్షుడు జగన్ ను నేడు విశాఖపట్నంకు చెందిన వైసీపీ కార్పొరేటర్లు, పార్టీ నేతలు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వైసీపీ కార్యకర్తలు కలిశారు. దాంతో తాడేపల్లిలోని ఆయన కార్యాలయం కోలాహలంగా మారింది. వైజాగ్ వైసీపీ

వివరాలు 2లో..

## అదనపు భద్రత విషయంలో ఏపీ హైకోర్టులో పొన్నవోలుకు చుక్కెదురు




- పోలీస్ భద్రతను పొందడానికి అనర్హుడన్న హైకోర్టు
- రాజ్యాంగ, చట్టబద్ధ పదవులు నిర్వహించినంత మాత్రాన అర్హులు కాదని స్పష్టీకరణ
- ప్రాణహాని ఉందని నిర్ధారణ జరిగి సెక్యూరిటీ కల్పిస్తే ఖర్చులు భరించాలన్న హైకోర్టు

వివరాలు 2లో..

**పెన్ పవర్ డెస్క్:**పోలీసు భద్రత విషయంలో మాజీ ఏఏజీ పొన్నవోలు సుధాకర్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో చుక్కెదురైంది. పోలీసు భద్రతను పొందడానికి ఆయన అనర్హుడని హైకోర్టు తేల్చి చెప్పింది. తనకు అదనపు భద్రతను కల్పించాలని కోరుతూ పొన్నవోలు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

## జులై జీఎస్టీ వసూళ్లు రూ.1.82 లక్షల కోట్లు

ఏడాది ప్రాతిపదికన 10.3 శాతం పెరుగుదల

జూన్ నెలలో తగ్గిన జీఎస్టీ వసూళ్లు

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోరూ.6.56 లక్షల కోట్లకు చేరిన వసూళ్లు

**పెన్ పవర్ డెస్క్:**జులైలో జీఎస్టీ వసూళ్లు భారీగా పెరిగాయి. ఆగస్ట్ 1న విడుదల చేసిన గణాంకాల ప్రకారం... గత ఏడాది ఇదే నెలతో పోలిస్తే 10.3 శాతం పెరిగి రూ.1.82 లక్షల కోట్లకు చేరుకున్నాయి. జూన్ నెలలో మాత్రం వసూళ్లు




వివరాలు 2లో..

# అనంతపురం జిల్లాను సస్యశ్యామలం చేస్తాం

- మొదటి పేజీ తరువాయి

సీమగా చేసే బాధ్యత మాది. పట్టు పరిశ్రమతో మంచి ఆదాయం.. ఉపాధి కల్పన. తెదేపా హయాంలో సాగునీటికి రూ.68వేల కోట్లు ఖర్చు చేశాం. కరవు జిల్లాలో కియా మోటార్స్ తీసుకొచ్చాం. పోలవరం పూర్తి చేసి నదులు అనుసంధానిస్తే కరవు ఉండదు. అనంతపురం జిల్లాను సస్యశ్యామలం చేస్తాం. పంటలకు గిట్టుబాటు ధరకు చర్యలు తీసుకుంటాం. జిల్లాలో డ్రిప్ ఇరిగేషన్ అందుబాటులోకి తెస్తాం. మడకశిరలో రూ.60 కోట్లతో రింగ్‌రోడ్డు నిర్మిస్తాం. ఈ ప్రాంతంలో రెండు రిజర్వాయర్లు నిర్మిస్తాం. పరిశ్రమలు తెచ్చి ఉపాధి కల్పిస్తాం. పేదలందరికీ ఇళ్లు కట్టించే బాధ్యత తీసుకుంటాం. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.4లక్షల ఆర్థిక సాయం చేస్తాం" అని చంద్రబాబు హామీ ఇచ్చారు.

### గుండుమల గ్రామంలో స్వయంగా పెన్షన్లు పంపిణీ చేసిన సీఎం చంద్రబాబు

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీశైలం పర్యటన ముగిసిన అనంతరం ఉమ్మడి అనంతపురం జిల్లా మడకశిర మండలం గుండుమల గ్రామానికి వెళ్లారు. అక్కడ ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ ప్రక్రియలో స్వయంగా పాల్గొన్నారు. గ్రామంలో పలువురు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి తన చేతుల మీదుగా పెన్షన్ అందించారు. వారితో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.

ఓబులమ్మ అనే వితంతు మహిళ ఇంటికి వెళ్లిన చంద్రబాబు ఆమెకు పెన్షన్ అందజేశారు. తన ఇల్లు సరిగా లేదని ఓబులమ్మ చెప్పడంతో చంద్రబాబు వెంటనే స్పందించారు. శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ను పిలిచి, ఇల్లు బాగు చేసి ఇవ్వాలని ఆదేశించారు.

## సంపాదకీయం

# హగ్ చేసుకుంటే.. బోలెడన్ని బెనిఫిట్స్...

ఫంక్షన్?లకు వెళ్లినా... స్కూల్? ఫ్రెండ్స్?.. కాలేజీ ఫ్రెండ్స్?.. ఇంకా బాగా తెలిసిన వారు.. బంధువులు.. ఎక్కడైనా అనుకోకుండా కనపడితే చాలు.. హగ్? చేసుకుంటాము.. ఇక పండుగలకు .. పబ్బాలకు అయితే.. పెళ్లి .. పేరంటాలు ఇలా ఏది జరిగినా ఒకప్పుడు హగ్?( కౌగిలింత) తో పలకరించుకునేవారు. అయితే దానిని కాస్త శృంగారంలో ఒక భాగమని మనలో ఒక పనికిరాని ఆలోచన రావడంతో .. దానిని తగ్గించేశారు. దీని వలన చాలా ప్రయోజనాలను కోల్పోతున్నామని సైంటిస్టులు అంటున్నారు. హగ్?కి అంత సీన్ ఉందా? అంటే ఒకసారి ఈ ఏడు లాభాలపై ఓ లుక్కేస్తే.. ఉందనే అంటారు!చిన్నప్పుడు అమ్మ తన పిల్లల్ని హగ్? చేసుకుంటుంది, అందుకే తల్లీబిడ్డలు అంత సంతోషంగా ఉంటారు. ఫ్రెండ్స్ కలిసినప్పుడు కూడా షేక్ హ్యాండ్ ఇచ్చుకున్నప్పటి కంటే, హగ్ చేసుకున్నప్పుడే ఎక్కువ సంతృప్తి, సంతోషం కలుగుతుంది. ఇదే తల్లిబిడ్డలకు, పార్ట్? నర్స్ కు వర్తిస్తుంది. అయితే, హగ్? ని శృంగార సంబంధమైనదిగా భావించడం వల్లనే మన దేశంలో హగ్ చేసుకుంటున్నవాళ్లను వింతగా చూస్తారు!కాని బంధువులను.. కావలసిన వారిని ఆత్మీయులను హగ్? చేసుకుంటే లోలోపల అంతులేని సంతోషం ఫీల్ అనేది సహజంగా మనకు తెలియకుండానే వస్తుంది. మనుషులు హ్యూమన్ టచ్ కి దూరం అయితే సంతోషాన్ని కోల్పోతారు. కాబట్టి కనీసం పండుగనాడన్న ఒకరినొకరు ముట్టుకోవాలని పెద్దలు అలా ఆచారం లెక్క పెట్టారేమో తెలియదు కాని ... హగ్ వల్ల చాలా లాభాలున్నయని సైన్స్ కూడా చెప్తోంది. బయటి దేశాల్లో.. హగ్ కామన్! ప్రేమని ఎక్స్ ప్రెస్? చేసే గ్రేట్ సింబల్. హగ్ కేవలం శృంగారానికి సంబంధించినది కాదని రియలైజ్ కావాలి. కౌగిలింతే అన్నింటికన్నా అందమైన, అద్భుతమైన కమ్యూనికేషన్ అని మనమంతా తెలుసుకోవాలి. హగ్? అందమైన కమ్యూనికేషన్.. నోటి మాటగా.. ఐలవ్ యూ... ఐ లైక్ యూ అని చాలామంది చెప్పి వాళ్ల పీలింగ్స్ ఎదుటివాళ్లకు ఎక్స్ ప్రెస్? చేస్తారు. మాటలతో ఎన్ని సార్లు ఐలవ్ యూ అని చెప్పినా... అది బెస్ట్ వన్ మాత్రం కాలేదని సైంటిస్టులు అంటున్నారు. మీరు చెప్పిన మాటలో వాళ్లకు ప్రేమ కనపడకపోవచ్చు. అలాంటప్పుడు ఎన్నిసార్లు ఐ లవ్ యూ అని చెప్పినా వృథానే... మరో విధంగా మన పీలింగ్స్ ని సైగలతోనూ ఎక్స్ ప్రెస్? చేస్తాం. అన్నింటికన్నా చాలా ఈజీగా చేయగలిగేది. ..మనల్ని ప్రేమించేవాళ్లను.. హగ్? చేసుకోవడమే. అది సంతోషాన్ని సంతృప్తిని, గాఢమైన ప్రేమను తెలియజేస్తుంది. ఇద్దరి మధ్య క్లోజ్ ఫిజికల్ కనెక్షన్ ని ఏర్పరుస్తుంది. ఇద్దరికీ కలిపి సంతోషాన్ని ఆరోగ్యాన్ని గిఫ్ట్ ఇస్తుంది. ఒక వ్యక్తి సంతోషంగా జీవించడానికి, కెరీర్లో ఎదుగుదలకు హగ్స్ చాలా ముఖ్యం అంటారు. థెరపిస్ట్, రచయిత వర్జీనియా సాతిర్. హెల్దీగా. ..కంఫర్ట్ గా జీవించడానికి హగ్స్ ఎంతో ముఖ్యమని ఆమె చెబుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఇప్పటివరకు ఎంతోమంది సైంటిస్టులు హగ్? విషయంలో ఎన్నో స్టడీలు చేశారు. వారి పరిశీలనలో తెలిపిన వివరాల ప్రకారం.. హగ్స్ పాజిటివ్ ఎమోషన్స్? పెంపొందిస్తాయని తేలిందని పరిశోధకులు చెబుతున్నారు.

**ఎమోషనల్ పెయిన్...**

మనకు తెలిసినవారు .. బంధువులు.. ఆత్మీయులు చనిపోయినప్పుడు అతని తరపు చుట్టాలు, ఫ్రెండ్స్ హగ్ చేసుకొని ఏడుస్తుంటారు. హగ్ బాధని తగ్గిస్తుంది.. నిరాశగా ఉన్నప్పుడు ఎవరైనా చనిపోయి దు:ఖంలో మునిగిపోయినప్పుడు కలిగే ఎమోషనల్ పెయిన్ని హగ్? తగ్గిస్తుంది. . ఆ బాధనుంచి బయటపడేసే శక్తి కేవలం మీ ఆత్మీయుల హగ్? కే ఉంది. హగ్ మూడ్? ను , మనసుని బ్యాలెన్స్ చేయగలదు. మీరు క్లిష్ట పరిస్థితుల్ని ఎదుర్కొంటున్నప్పుడు హగ్? లు లేకుంటే. దాని నుంచి బయటపడలేరని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

**ఓవరాల్ హెల్త్ ..**

ప్రతి రోజూ హగ్ చేసుకుంటే స్ట్రెస్? లెవల్స్ తగ్గి రోగ నిరోధక వ్యవస్థ ఉత్తేజితమవుతుంది. అంతేకాదు అలాంటి వారిలో రోగ నిరోధక వ్యవస్థ బలంగా ఉంటుంది. అంటే వాళ్లు చాలా తక్కువగా జబ్బు పడతారు. ఈ ఆశ్చర్యకరమైన విషయాలన్నీ 2014లో లండన్? సైంటిస్టులు చేసిన ఒక స్టడీలో తేలింది. రోగ నిరోధక శక్తి వీక్?గా ఉండటమే అన్ని రోగాలకు కారణం.దీనినిబట్టి పరిశీలిస్తే ఓవరాల్ హెల్త్ కి హగ్ ఎంతో ముఖ్యమైనదని అర్దమవుతుంది.

**స్ట్రెస్ తగ్గిస్తుంది**

మానసిక ఆరోగ్యలపై కూడా హగ్ పాజిటివ్ ఎఫెక్ట్ చూపిస్తుంది. హగ్ చేసుకున్నప్పుడు కార్టిసోల్ లెవల్స్ తగ్గుతాయి. అప్పుడు మీరు రిలాక్స్ స్టేజికి వచ్చేస్తారు. హగ్ చేసుకుంటే.. లోలోపల ఉండే భయం కూడా పారిపోతుంది. మూడ్? ను సెట్? చేస్తుంది. ఒత్తిడిని ఓడించాలంటే ఒక్క హగ్? చాలు.

**ఆత్మవిశ్వాసానికి..**

అవసరం లేకున్నా.. అక్కరకు రాకున్నా కొన్ని విషయాల గురించి పదేపదే ఆలోచిస్తూ యాంగ్జైటీలో చిక్కుకుంటారు కొంతమంది. ఈ యాంగ్జైటీ పేషెంట్లకు కూడా హగ్ ఒక పర్?ఫెక్ట్? ఫీల్. హగ్ చేసుకున్న తర్వాత కచ్చితంగా యాంగ్జైటీ నుంచి బయటపడతారు. హగ్? భయాన్ని తగ్గిస్తుంది. ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని. సైంటిస్టులు ప్రూవ్ చేశారు. మానవ సంబంధాల్లో టచ్ అనేది చాలా పవర్ ఫుల్ మెకానిజమ్. ఒక మనిషి మీతో ఉన్నాడని టచ్ లో ఉన్నాడని హగ్? మాత్రమే చెప్పగలుగుతుందని ఆమ్ స్టర్ డమ్ లో ఉన్న పియూ యూనివర్సిటీ సైకలాజికల్ సైంటిస్ట్ సాదర్ కూలె చెప్పారు.

**అందమైన కమ్యూనికేషన్**

మనం సాధారణంగా ఎవరితోనైనా ఎక్కువగా మాటలతో ఫేషియల్ ఎక్సిషన్స్, సైగలతో భావాల్ని చేరవేస్తూ కమ్యూనిటీ చేస్తాం . కాని కొంతమంది టచ్ తో కూడా మెసేజ్ చేరవేసుకుంటారు. ఒకరికొకరు తెలియకపోయినా.. టచ్ చేసినప్పుడు వాళ్లు అనుకుంటున్నది అవతలి వాళ్లకు చేరుతుంది. వాళ్లు అనుకుంటున్నది వీళ్లకూ చేరుతుంది. ఒక్కోటచ్? ఒక్కో విధమైన ఎమోషన్? ను కన్విన్స్ చేస్తుంది. ద్వేషాన్ని, బాధని, అసహ్యాన్ని,ప్రశంసని, ఆనందాన్ని , దు:ఖాన్ని, కరుణని ఇలా అన్నింటినీ టచ్ తెలియజేస్తుంది. అయితే మన ప్రశంసని, బాధని, సంతోషాన్ని కంఫర్ట్ గా ఈజీగా ఎక్స్ ప్రెస్ చేయడానికి ఉన్న ఒకే ఒక అందమైన కమ్యూనికేషన్ హగ్ మాత్రమే!

**చక్రాల యాక్టివేషన్**

ఒక్క హగ్ శరీరంలో ఉండే చక్రాలన్నింటినీ యాక్టివేట్ చేస్తుంది. థైమస్ గ్రంథిని ఉత్తేజపరుస్తుంది. ఇది బాడీలో తెల్లరక్తకణాల ఉత్పత్తిని పెంచుతుంది.. పారాసింపథిటిక్? నెర్వస్ సిస్టమ్ సమర్థవంతంగా పని చేయడంలోనూ హగ్ హెల్ప్ చేస్తుంది. హగ్ చేసుకోవడం వల్ల మరో ప్రయోజనం కూడా ఉంది. చర్మం నిగనిగలాడుతుంది. హగ్ చేసుకున్నప్పుడు చర్మంలో విద్యుత్ లాంటి ప్రవహిస్తుంది. దీన్నే గాల్వనిక్ స్కిన్ రెస్పాన్స్ అంటారు. స్కిన్? కండక్షన్ తో ప్రవహించే విద్యుత్ వల్ల పారాసింపథిటిక్ నెర్వస్ సిస్టమ్ మెరుగ్గా పని చేస్తుంది. మనల్ని ఇష్టపడేవాళ్లకు, ప్రేమించేవాళ్లకు ఒక హగ్ ఇస్తే మీతోపాటు వాళ్లూ సంతోషంగా, ఆరోగ్యంగా ఉంటారు. సో. ఇప్పుడైనా మీ స్నేహితులను.. ఆత్మీయులను, బంధువులను హగ్? తో పలకరించండి..

# కామారెడ్డిలో సెక్స్ వర్కర్ల పోస్టర్ల కలకలం..స్థానికుల ఆగ్రహం




పెన్ పవర్ డెస్క్:కామారెడ్డి జిల్లా కేంద్రంలో అందమైన అమ్మాయిలుకావాలా అంటూ రాసి అతికించిన పోస్టర్లు కలకలం రేపుతున్నాయి. పట్టణంలోని పలు కాలనీల్లో ఈ పోస్టర్లు అతికించారు. అందమైన అమ్మాయిలు కావాలంటే ఫోన్ లో సంప్రదించండి అని పోస్టర్లలో రాశారు. కాలనీల్లో కనిపించిన ఈ పోస్టర్లపై కామారెడ్డి పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జనవాసాలమధ్య ఇలాంటి పోస్టర్లు ఏంటనీ ప్రశ్నిస్తున్నారు. ఈ పోస్టర్లు అతికించిన వారిని పట్టుకొని చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. వరుస దొంగతనాలకు, నేరాలకు పాల్పడుతున్న గంగాదాస్ అనే పాత నేరస్తున్ని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. అతని వద్ద నుంచి 25 కిలోల లక్ష్మీ నరసింహస్వామి పురాతన పంచలోహ విగ్రహం, 3 బైకులు, 30వేల నగదు స్వాధీనం చేసుకున్నారు.

# నేను కనిపిస్తేనే రేవంత్ రెడ్డికి కంటగింపుగా మారింది

- మొదటి పేజీ తరువాయి

వ్యక్తం చేశారు. గురువారం ఆమె బీఆర్ఎస్ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ... ఇప్పటి వరకు ఎంతోమంది ముఖ్యమంత్రులను ఆ సీటుపై చూశామని... వారంతా మహిళలకు అవకాశం ఇవ్వాలని చెప్పేవారని పేర్కొన్నారు. వైఎస్సార్, రోశయ్య, చంద్రబాబు, కేసీఆర్ మహిళలకు ఎంతో గౌరవం ఇచ్చేవారన్నారు. తమను మాట్లాడనీయాలని సభలో నాలుగున్నర గంటలు నిలబడినా అవకాశమివ్వలేదని విమర్శించారు. తాము అంతసేపు నిలబడినా కాంగ్రెస్ సభ్యుల్లో కొంచెం కూడా విచారం లేదని... పైగా రాక్షసానందం పొందారన్నారు. హైదరాబాద్ సహా తెలంగాణలో శాంతిభద్రతలు కరవయ్యాయన్నారు. మహిళలపై అత్యాచారాలు పెరిగాయన్నారు. ఎస్సీ వర్గీకరణపై మాట్లాడేందుకు ఆదివాసీ ఆడబిడ్డ కోవా లక్ష్మికి కూడా అవకాశమివ్వలేదన్నారు. ప్రజలకు భద్రత ఎలా కల్పించాలనే ఆలోచన లేకుండా కాంగ్రెస్ నేతలు శాడిస్టుల్లా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వరుస అత్యాచారాలతో హైదరాబాద్‌కు ఉన్న విలువ తగ్గిపోవడం లేదా? అన్నారు. కేసీఆర్‌ను తిట్టేందుకే అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తున్నట్లుగా కనిపిస్తోందన్నారు.

# ప్రకృతి విపత్తును రాజకీయం చేయొద్దు

- మొదటి పేజీ తరువాయి

సరికాదని అన్నారు. గడిచిన 10 ఏళ్ల బీజేపీ హయాంలో ఎన్నో రైలు ప్రమాదాలు జరిగి వందల్లో ప్రజలు ప్రాణాలు కోల్పోయారని అన్నారు. ఆ ప్రమాదాలకు బీజేపీ బాధ్యత వహిస్తుందా? అని ప్రశ్నించారు. బాధ్యత వహిస్తే ఎవరు రాజీనామా చేస్తారో బీజేపీ అధిష్టానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రయాణికుల భద్రత కోసం ఏటా రైల్వేశాఖ 20వేల కోట్లు ఖర్చు చేస్తుంది,

ఆ 20 వేల కోట్లు ఎటుపోతున్నాయో సమాధానం చెప్పాలన్నారు. రైలు ప్రమాదాలకు బాధ్యత వహిస్తూ ప్రధాని మోడీ, అశ్విని వైష్ణవ్ లు రాజీనామా చెయ్యాలని వంశీకృష్ణ డిమాండ్ చేశారు.

# ఏపీఎండీసీ మాజీ ఎండీ వెంకటరెడ్డిపై ఏసీబీ విచారణ

- మొదటి పేజీ తరువాయి

వెంకటరెడ్డిపై ఏసీబీ విచారణకు ఆదేశించింది. ఇప్పటికే వెంకటరెడ్డిపై శాఖాపరమై న విచారణ పూర్తయినట్టు తెలుస్తోంది. ఆ నివేదికను కూడా రాష్ట్ర ప్రభుత్వం ఏసీబీకి అందించింది. కాగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వెంకటరెడ్డిపై బదిలీ వేటు వేయగా... ఆయన హైదరాబాద్ వెళ్లిపోయినట్టు తెలుస్తోంది. 2021 నుంచి 2024 మధ్య గనుల శాఖలో జరిగిన పలు అక్రమాలకు వెంకటరెడ్డే

బాధ్యుడని... గనులు, ఇసుక తవ్వకాల్లో అక్రమాలకు పాల్పడ్డారని ఆయనపై ఆరోపణలు ఉన్నాయి. మైనింగ్ విషయంలో ఎన్జీటీ, సుప్రీంకోర్టు మార్గదర్శకాలను కూడా తుంగలో తొక్కారన్న ఆరోపణలను వెంకటరెడ్డి ఎదుర్కొంటున్నారు.

# ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు

- మొదటి పేజీ తరువాయి

కులాలు, షెడ్యూల్డ్ తరగతుల్లో ఉప వర్గీకరణ అనుమతించదగినదేనా? అనే అంశంపై సుప్రీంకోర్టు ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం గురువారం తీర్పు చెప్పింది. మూడు రోజులపాటు వాదనలను విన్న తర్వాత తీర్పును నేడు వెలువరించింది. స్టేట్ ఆఫ్ పంజాబ్ వర్సెస్ దవిందర్ సింగ్ కేసులో ఐదుగురు సభ్యుల సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ అంశాన్ని ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనానికి 2020లో నివేదించింది. వర్గీకరణ అనుమతించదగినది కాదని ఈవీ చిన్నయ్య వర్సెస్ స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కేసులో కోఆర్డినేట్ ధర్మాసనం ఇచ్చిన తీర్పును పునఃపరిశీలించవలసిన అవసరం ఉందని ఐదుగురు సభ్యుల ధర్మాసనం చెప్పింది.

# కుక్కల దాడిలో వృద్ధురాలు మృతి...



**పెన్ పవర్ డెస్క్:**రాజన్న సిరిసిల్ల జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. జిల్లాలోని ముస్తాబాద్ మండలం సేవాలాల్ తండాలో పిట్ల రాజ్యలక్ష్మి (75) అనే వృద్ధురాలు పై కుక్కలు కిరాతకంగా దాడి చేశాయి. కుక్కలు రాజ్యలక్ష్మి తల, కడుపు భాగం పూర్తిగా తినేసాయి. కుక్కలు రాత్రి దాడి చేసి చంపగా... ఆమె కొడుకులు తెల్లవారి ఉదయం 9గంటలకు చూశారు. మృతురాలికి ముగ్గురు కొడుకులు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారని, వృద్ధురాలు ఇంట్లో ఒంటరిగా ఉంటున్నట్లు సమాచారం. ఇంటికి తలుపులు లేకపోవడంతో దాడి చేసి ఉండవచ్చని గ్రామస్తులు అంటున్నారు.వృద్ధురాలిపై దాడి చేసిన కుక్కను గ్రామస్తులు చంపేశారు. గతంలో చిన్నపిల్లపై కూడా కుక్కలు దాడి చేశాయని, కుక్కలా బెడద నుండి రక్షించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# ఇలాంటి సమయంలో దేశమంతా వయనాడ్‌కు అండగా నిలబడాలి

- మొదటి పేజీ తరువాయి

వాలంటీర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఇక్కడి పరిస్థితి చూస్తుంటే తనకు నోట మాట రావడం లేదని ప్రియాంకగాంధీ అన్నారు. హిమాచల్ ప్రదేశ్‌లోనూ ఇలాంటి విషాదమే చోటు చేసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని జాతీయ విపత్తుగా ప్రకటించాలని కోరారు. రాజకీయాలు మాట్లాడేందుకు ఇది సమయం కాదన్నారు.

# జగన్ ను కలిసిన వైసీపీ కార్పొరేటర్లు, నేతలు, కార్యకర్తలు...

- మొదటి పేజీ తరువాయి

కార్పొరేటర్లు, వైసీపీ నేతలు నేడు తాడేపల్లిలోని జగన్ నివాసానికి వచ్చారు. జగన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ అధినేతకు శాలువాలు కప్పి సన్మానించారు. పుష్పగుచ్ఛాలు అందించారు. కొందరు మహిళా నేతలు ఆయనకు రాఖీలు కట్టి ఆశీస్సులు అందుకున్నారు. పలువురు జగన్ కు జ్ఞాపికలు బహూకరించారు. ఈ సందర్భంగా వారితో జగన్ ముచ్చటించారు. ఎన్నికల్లో ఓటమి అనంతరం పార్టీ వైఖరిని వారికి వివరించారు. నిన్న సామాన్యులను కూడా తనను కలిసేందుకు అవకాశమిచ్చిన జగన్ ఇవాళ పార్టీ కార్యకర్తలను కూడా కలిశారు. వారితో సెల్ఫీలు దిగారు. వారితో మాట్లాడి ఉత్సాహం కలిగించారు.

# జులై జీఎస్టీ వసూళ్లు రూ.1.82 లక్షల కోట్లు

- మొదటి పేజీ తరువాయి

(రూ.1.74 లక్షల కోట్లు) తగ్గాయి. కరోనా తర్వాత మొదటిసారి వసూళ్లు 10 శాతం వరకు పడిపోయాయి. కానీ ఈ జులైలో రెండంకెల వృద్ధి సాధించింది.అయితే, ఈ ఏడాది ఏప్రిల్ నెల కంటే జీఎస్టీ వసూళ్లు తక్కువగా ఉన్నాయి. ఏప్రిల్‌లో జీఎస్టీ వసూళ్లు 2.1 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు జీఎస్టీ వసూళ్లు రూ.6.56 లక్షల కోట్లుగా ఉన్నాయి.

# అదనపు భద్రత విషయంలో ఏపీ హైకోర్టులో పొన్నవోలుకు చుక్కెదురు

- మొదటి పేజీ తరువాయి

ఈ పిటిషన్‌పై గురువారం విచారణ జరిగింది.

రాజ్యాంగ, చట్టబద్ధ పదవులు నిర్వహించినంత మాత్రాన పోలీసు భద్రతకు అర్హులు కాదని హైకోర్టు స్పష్టం చేసింది. అంతేకాకుండా, ఎలాంటి ప్రాణహానీ లేదని సెక్యూరిటీ రివ్యూ కమిటీ కూడా నిర్ధారించిన విషయాన్ని హైకోర్టు గుర్తు చేసింది. కమిటీ నివేదికపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే సవాల్ చేసుకోవచ్చునని తెలిపింది. ప్రాణహాని ఉందని నిర్ధారణ జరిగి, ప్రభుత్వం భద్రత కల్పిస్తే ఆ ఖర్చు పొన్నవోలు భరించాలని హైకోర్టు స్పష్టం చేసింది.

# అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్‌పై మంత్రి కీలక ప్రకటన




**పెన్ పవర్ డెస్క్:** తెలంగాణలో నిరుద్యోగులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. అసెంబ్లీలో గురువారం మంత్రి శ్రీధర్ బాబు జాబ్ క్యాలెండర్‌పై కీలక ప్రకటన చేశారు. అతి త్వరలోనే జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని.. రాబోయే రోజుల్లో 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని స్పష్టం చేశారు. శాసనసభలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీ బిల్లును ప్రవేశపెట్టిన మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు.

జాబ్ క్యాలెండర్ విడుదల చేసినా.. అందరికీ ప్రభుత్వ పరంగా ఉద్యోగాలు కల్పించడం సాధ్యం కాదని అన్నారు. 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించినా.. మరో 20 లక్షల మంది ఉపాధి లేకుండా ఉంటారని ఆయన అన్నారు. గ్రాడ్యుయేట్లలో పరిశ్రమలకు కావాల్సిన నైపుణ్యాలు తక్కువగా ఉన్నాయని అసెంబ్లీలో మంత్రి తెలిపారు. మంచి ఆశయంతోనే స్కిల్ యూనివర్సిటీ ప్రారంభిస్తున్నామని శ్రీధర్ బాబు వివరించారు.


# పేరుకే మహానగరాలు.. కాని మహిళలకు రెంట్ హౌస్ దొరకదు..

భారతదేశంలో ఢిల్లీ, ముంబై, బెంగళూరు వంటి మహానగరాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. పాలకులు కూడా అలా అభివృద్ధి చేసేందుకే ప్రణాళికలు రూపొందిస్తుంటారు. కాని అలాంటి నగరాల్లో బ్యాచిలర్? వుమెన్స్?జాబ్? చేయాలంటే పడే ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు.. బ్యాచిలర్? మహిళలకు ఇల్లు అద్దెకు ఇవ్వాలంటే ఓనర్లు అడిగే ప్రశ్నలు.. వారు పెట్టే కండీషన్స్? వింటే.. మహానగరాలకు ఎందుకొచ్చామా అని మహిళలు బిత్తరపోతున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో ఓ మహిళా బ్యాచిలర్? ఎంప్లాయ్? రెంటెడ్? హౌజ్? కోసం పడిన కష్టాలను.. ఎదుర్కొన్న అవమానాలను సోషల్? మీడియాలో పోస్టు చేసింది. .. పూర్తి వివరాల్లోకి వెళ్తే..

మహానగరాలు వేగంగా అభివృద్ధి. చెందుతున్నాయని గొప్పగా చెప్పుకుంటాం. సిటీల్లో అమ్మాయిలు కాస్త స్వేచ్ఛగా బతుకుతారనుకుంటాం... కానీ, అమ్మాయిలకు అంత ఫ్రీడమ్ ఇచ్చేంత స్థాయికి నగరాలు ఇంకా ఎదగలేదని ఈ వార్త చదివితే అర్థమవుతుంది. ఢిల్లీ, ముంబై, బెంగళూరు వంటి నగరాలు ఎంతగానో అభివృద్ధి చెందుతున్నాయి. దీనికి దేశరాజధాని ఢిల్లీ వంటి మహా నగరమే ఒక ఎగ్జాంపుల్. ఇక్కడ చదువుకునే అమ్మాయిలకు, ఉద్యోగం చేసే బ్యాచిలర్? మహిళలకు ఇల్లు అద్దెకు ఇవ్వడం లేదు. ఒంటరిగా ఉండే అమ్మాయిలకు ఇల్లు అద్దెకిచ్చేందుకు చాలా మంది ఇష్టపడడంలేదు. ఒకవేళ అద్దెకివ్వాలన్నా లెక్కలేనన్ని కండిషన్స్ పెడుతున్నారు. ఢిల్లీలో అద్దె ఇంటికోసం వెళ్తే ఒక అమ్మాయి తనకు ఎదురైన అనుభవాన్ని సోషల్ మీడియాలో పేర్ చేసుకుంది. ఇక్కడ సాఫ్ట్? వేర్, మెడిసిన్? సహా వివిధ రంగాల్లో మహిళా ఉద్యోగుల శాతం ఎక్కువగానే ఉంటుంది. వీళ్లలో చాలామంది పెద్ద ఉద్యోగాలు చేస్తూ, మంచి జీతాలు అందుకుంటున్నారు. లైఫ్? కూడా లగ్జరీ గానే ఉంటోంది. ఎక్కడెక్కడి నుండో మహా నగరాలకు వచ్చి ఉద్యోగాలు చేసుకుంటారు. ఇలా ఉద్యోగం చేసే వారు హాస్టల్లో ఉండటమో.. ఇల్లు అద్దెకు తీసుకొని ఉండటమే చేయాలి. హాస్టల్ లో ఉంటే ఫుడ్? బాగుండదు... రెంటెడ్ హౌజ్ కావాలి. ఒకేచోట ఎక్కువ మంది ఉండటం వల్ల ప్రైవసీ లేకపోవడం వంటి ఇబ్బందులుంటాయి. ఇది కాదనుకుంటే ఏదైనా ఇల్లు, ఫ్లాట్ రెంట్ కు తీసుకోవాలి అసలు సమస్య ఇక్కడే వస్తోంది. ఎందుకంటే సింగిల్ ఉమెన్ కి రెంట్ కి ఇచ్చేందుకు ఇంటి ఓవర్లు కండీషన్లు పెడుతున్నారు.

**కండీషన్స్ అప్లై**

మహానగరాల్లో ఉద్యోగం చేసుకుంటూ.. రెంటెండ్? హౌజ్? సెర్చ్? చేయాలంటే కష్టమైన పని.. ఏరియా ఎలాంటిదో కూడా తెలిసి ఉండాలి. దీనికోసం ఇంటి బ్రోకర్లను పట్టుకుని, మంచి ఇల్లు వెతుక్కుంటారు. ఇల్లు నచ్చింది కదా అని మంత్లీ రెంటు, కండీషన్స్ వంటివి ఓనర్లతో డిస్కస్? చేయడం దగ్గరే సమస్య వస్తుంది. సాధారణంగా ఫ్యామిలీకైతే ఈజీగానే ఇల్లు అద్దెకిస్తారు. బ్యాచిలర్స్ కు అయితే రెంటుకివ్వడం చాలా కష్టం. అబ్బాయిలకైతే ఏదోలా ఇచ్చేస్తారు. కానీ, అమ్మాయిల విషయంలోనే ఎక్కడలేని నిబంధనలు



పెడతారు. పెళ్లికాని, ఒంటిరి అమ్మాయిలకు ఇల్లు ఇచ్చేందుకు ఢిల్లీ వంటి మహా నగరాల్లో అప్పులు ఆసక్తి చూపడం లేదు. ఒకవేళ ఇవ్వాలనుకుంటే మాత్రం చాలా కండీషన్స్ పెడుతున్నారు.

**ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి**

రెంటుకిచ్చేముందు ఓనరు అమ్మాయిల్ని చాలా విషయాల్లో ప్రశ్నిస్తున్నారు. కుటుంబ నేపథ్యం.. నేటివ్ ప్లేస్ వివరాలు మొదలుకొని ఉద్యోగ వివరాలు, ఆఫీస్ టైమింగ్స్, డ్రింకింగ్, స్మోకింగ్, పార్టీ, ఫుడ్, లైఫ్ స్టైల్ హ్యాబిట్స్, స్నేహితుల వివరాలన్నీ అడుగుతున్నారు. అన్నింటికీ మించి బాయ్ ఫ్రెండ్/ పార్ట్నర్ గురించి కూడా కనుక్కుంటున్నారు. ఒకవేళ బాయ్ ఫ్రెండ్ ఉంటే ఇంటికి. తీసుకురావొద్దని స్ట్రిక్ట్?గా చెప్తున్నారు. వీటితోపాటు చెప్పిన టైమ్? లోపే ఇంటికి రావాలని, అలస్యమైతే గేట్ క్లోజ్. చేస్తామని హెచ్చరిస్తున్నారు.

**ఆ మాత్రం తెలియదా?**

ఓనర్లు వ్యక్తిగత ప్రశ్నలు అడగడం, అనవసర రూల్స్ పెట్టడంపై అమ్మాయిలు అభ్యంతరంవ్యక్తం చేస్తున్నారు. ఏమాత్రం స్వేచ్ఛలేకుండా. ఇన్ని కట్టుబాట్ల మధ్య ఎలా ఉండటం అని ప్రశ్నిస్తున్నారు. రెంటెడ్ హౌజ్ లో ఎలా ఉండాలో తమకు తెలుసు అని అంటున్నారు. రెంట్?కి ఇంటిని ఇచ్చిన తరువాత ఓనర్లు ప్రతి విషయాన్ని కంట్రోల్ చేయకూడదు. రెంటెడ్ హౌజ్లో ఎలా ఉండాలో మాకు తెలుసు. ఇంటిని, ఫర్నీచర్? ను పాడు చేయకూడదు. పరిశుభ్రత పాటించాలి. చుట్టు పక్కల వాళ్లకు ఇబ్బంది కలగకుండా ప్రవర్తించాలి. సౌండ్ పెట్టి ఇరిటేట్ చేయకూడదు. నీళ్లు జాగ్రత్తగా వాడుకోవాలి. చెడ్డ పనులు చేయకూడను..

ఓవర్లు– .. టెనెంట్స్ గౌరవంతో ఉండాలి. మేం రెంటీ ఇస్తున్నాం. వాళ్లు ప్లేస్ ఇస్తున్నారు. అంతే... దానికే పర్సనల్ విషయాల్లో కలుగుజేసుకోకూడదు' అని. ఒక అమ్మాయి రెంటెడ్? హౌజ్? కోసం సెర్చ్? చేసే సమయంలో తనకు ఎదురైన చేదు అనుభవాలను సోషల్?మీడియాలో పోస్ట్? చేసింది. 'ఇటీవల మా కొలీగ్? ఒకరు ...ఇంటి కోసం ఓనర్ ను కలిస్తే వాళ్లు తాము చెప్పిన టైమ్లో లోపే ఇంటికి రావాలని చెప్పారట. ఆ అమ్మాయి ఐటీ కంపెనీలో ఒక టీమ్ లీడ్ చేస్తోంది. వర్క్ ప్రెజర్ ఎప్పుడు ఎలా ఉంటుందో చెప్పలేం. టైమింగ్ అంటూ ఉండదు. ఒక్కోసారి అర్థరాత్రి అవ్వొచ్చు. రాత్రి ఫలానా టైమ్ కే ఇంటికొచ్చేయాలంటే ఆమె కెరీర్ పై ఎలా దృష్టి పెట్టగలదు. ఇలాంటి రూల్స్ పెట్టడం వల్ల ఉపయోగంలేదు. పేరుకే మహా నగరాలు.. కానీ అమ్మాయిల లైఫ్ స్టైల్ ను అర్థం చేసుకోవడం లేదు" అని పోస్టు పెట్టింది.

ఇలా అనేక ప్రాంతాల వారు అక్కడికి వచ్చి అక్కడ జాబ్? చేయబట్టే కదా అవి మహానగరాలుగా మారాయి.. అన్న విషయం కూడా ఆలోచించరు. ఓ మహిళగా ఎక్కడి నుంచో వచ్చి ఇక్కడ ఉద్యోగం చేస్తున్న వారికి అండగా ఉండాల్సింది పోయి.. అడ్డగోలు కండీషన్స్?.. సంబంధం లేని ప్రశ్నలు వేయడం.. ఎంత వరకు సమంజసమో మహానగరాల్లో ఉండే హౌజ్? ఓనర్స్? ఆలోచించాలి. అంతేకాదు ఇలా అనేక ప్రాంతాల వారు అక్కడికి వచ్చి అక్కడ జాబ్? చేయబట్టే కదా అవి మహానగరాలుగా మారాయి.. వారి ఆస్థికి అంత విలువ వచ్చింది.. సో బిగ్? సిటీస్? హౌస్? ఓనర్స్?... ఉమెన్? బ్యాచిలర్? ఎంప్లాయిస్?పై చిన్నచూపు చూడకండి.. వారి మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తించకండి.. . .

# సీతక్కను అవమానించే తీరు చూస్తే.. చెప్పుతో కొడతారు : సీఎం రేవంత్ రెడ్డి



మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని అవమానించారని ఇవాళ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చిన నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. ప్రతిపక్షం ఎందుకు ఇలా వ్యవహరిస్తుందో తెలవడం లేదన్నారు. పూర్తిగా నిర్లక్ష్యపూరితంగా వ్యవహరిస్తున్న ప్రతిపక్షాన్ని చూస్తాన్నామన్నారు. మహిళలను అడ్డం పెట్టుకుని రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. అక్కలను అడ్డుపెట్టుకుని రాజకీయం చేస్తారా?.. వాళ్లను నేను సొంత అక్కల్లా భావిస్తున్నా అని తెలిపారు. మంత్రి సీతక్కపై సోషల్ మీడియాలో అవమానించిన తీరు చూస్తే చెప్పుతో కొడతారని ఆగ్రహం వ్యక్తం చేశారు రేవంత్. ఆదివాసి బిడ్డను అవమానిస్తే ఊరుకుందామా అని ప్రశ్నించారు. సునీతా, సబితా ఇంద్రారెడ్డి కోసం నేను కొట్లాడిన అని తెలిపారు. నన్ను నమ్ముకున్నా అక్కలు ఇవాళ మంత్రులుగా ఉన్నారని తెలిపారు. ఒక అక్క నన్ను నడి బజారులో వదిలేసిందన్నారు. ఎన్నికల కోసం నేను వెళ్తే ఇంకో అక్క నాపై 2 కేసులు పెట్టిందిన్నారు. ఆ కేసులతో ఇప్పటికీ నేను కోర్టుల చుట్టూ తిరుగుతున్నానని తెలిపారు రేవంత్. సీతక్కను కుటుంబసభ్యురాలిగా చూసుకుంటానని.. ఈ తమ్ముడిని నమ్ముకున్న అక్కలు మంత్రులు అయ్యారని అన్నారు. దిక్కుమాలిన తమ్ముడిని నమ్ముకున్న మీరు ఏమయ్యారని సునీతా, సబితా ఇంద్రారెడ్డికి హితవు పలికారు. సొంత చెల్లి తీహార్ జైల్లో ఉందని.. సొంత చెల్లెలు గురించి మాత్రం వారు మాట్లాడరని తెలిపారు. దళితుల పట్ల కేసీఆర్ కు ప్రేమ లేదని.. గతంలో దళితులకు డిప్యూటీ సీఎం ఇచ్చి బర్తరఫ్ చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు దళిత స్పీకర్ ముందు కూర్చోలేక కేసీఆర్ సభ నుంచి వెళ్లిపోయారని తెలిపారు.

# హిమాచల్, ఉత్తరాఖండ్‌లో క్లౌడ్ బరస్ట్.. చిక్కుకున్న 450 మంది కేదారినాథ్ యాత్రికులు



హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ లో క్లౌడ్ బరస్ట్ బీభత్సం సృష్టించింది. బుధవారం జూలై 31, 2024 అర్ధరాత్రి కురిసిన భారీ వర్షాల కారణంగా హిమాచల్ ప్రదేశ్ లోని మండి, కులు జిల్లాల్లో క్లౌడ్ బరస్ట్, కొండచరియలు విరిగిపడటంతో భారీ విధ్వంసం జరిగింది. వరదలు, కొండచరియలు విరిగిపడి 11 మంది చనిపోగా.. 50 మంది గల్లంతయ్యారు. హిమాచల్ ప్రదేశ్ లోని సిమ్లా పరిధిలో రామ్ పూర్ తహశీల్ లో, మండి జిల్లాలో పధార్ తహసీల్ లోని జాన్, నిర్మండ్ గ్రామాల్లో కొండచరియలు విరిగిపడటం, క్లౌడ్ బరస్ట్ కారణంగా 50 మంది గల్లంతయ్యారు. ఎన్డీఆర్ ఎఫ్, ఎస్డీఆర్ ఎఫ్ , పోలీసులు, ఫైర్ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. గల్లంతయిన వారికోసం గాలిస్తున్నారు. క్లౌడ్ బరస్ట్, భారీ వరదల కారణంగా మరోవైపు ఉత్తరాఖండ్ లో కూడా చాలా ప్రాంతాలు భారీ నష్టాన్ని మిగిల్చాయి. ఉత్తరాఖండ్ రాష్ట్రవ్యాప్తంగా సంభవించిన వరదల కారణంగా 10 మంది చనిపోయారు. కేదారినాథ్ మార్గంలో కాంక్రీగ్ బిడ్జి, ఫుట్ బ్రిడ్జి కూలిపోవడంతో వందలాది మంది ప్రజలు చిక్కుకున్నారు. వారితో 450 మంది కేదారినాథ్ కు వెళ్లే యాత్రికులు ఉన్నారు. కేదార్‌నాథ్‌కు వెళ్లే మొత్తం 450 మంది యాత్రికులు భీంబాలి దాటి గౌరీకుండ్, –కేదార్‌నాథ్ ట్రెక్ మార్గంలో చిక్కుకుపోయారు. బుధవారం రాత్రి భారీ వర్షం కారణంగా ట్రెక్ రూట్ 20నుంచి -25 మీటర్ల దూరం కొట్టుకుపోయింది.దీంతో కేదారి నాథ్ యాత్రికులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. కేదార్‌నాథ్ వెళ్లే యాత్రికులు వాతావరణం మెరుగుపడే

వరకు , బ్లాక్ అయిన రోడ్లను పునరుద్ధరించే వరకు సురక్షితమైన ప్రదేశంలో వేచి ఉండాలని అధికారులు కోరారు. హిమాచల్ ప్రదేశ్ లోని పాధార్ సబ్‌డివిజన్‌లో మేఘాలు పేలడంతో భారీ వరదల కారణంగా ఇద్దరు చనిపోయారు.. 8మంది కనిపించకుండా పోయారు. ఇద్దరి మృతదేహాలను వెలికి తీసినట్లు అక్కడి అధికారుకులు చెబుతున్నారు. వరదల కారణంగా మూడు ఇళ్లు ధ్వంసమయ్యాయని మండి ఎడిఎం మదన్ కుమార్ తెలిపారు.

# ఇస్రో వయనాడ్ కొండచరియల ఫొటోలు తీసింది.. ఇదిగో ఇవే చూడండి




కేరళలో భారీ వర్షాల కారణంగా వయనాడ్ ఉక్కిరిబిక్కిరి అయ్యింది. వరదల కారణంగా కొండచరియలు విరిగిపడి 250 మంది చనిపోయారు. అనేకమంది గల్లంతు అయ్యారు. 1500 మీటర్ల ఎత్తులో ఉన్న కొండచరియలు కుప్పకూలాయి. వయనాడ్ ప్రకృతి విపత్తుకు చెందిన శాటిలైట్ హై రెజల్యూషన్ తో తీసిన ఫొటోలను ఇస్రో గురువారం విడుదల చేసింది. హైదరాబాద్‌లోని ఇస్రోకు చెందిన నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్సి) అధునాతన కార్టోశాట్-3 ఆప్టికల్ శాటిలైట్ ఈ చిత్రాలను క్యాచ్ చేసింది.వయనాడ్ చుట్టు పక్కల ఉన్న గ్రామాలు నేలమట్టం అయ్యాయి. కొండచరియలు విరిగిపడటం వల్ల జరిగిన నష్టం అంతరిక్ష నుంచి తీసిన ఫొటోలో స్పష్టంగా తెలుస్తోంది. దాదాపు 86వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో భూమి జారిపోయింది. లోయకు ఇరువైపులా 8 కిలోమీటర్ల మేర వరద ప్రవహిస్తున్నది. పైన ఉన్న ఫొటోలో కొండచరియలు కూలిన భాగాన్ని చూడవచ్చు. ఇళ్లు, చెట్లు, బిల్డింగులు కొట్టుకుపోయాయి. దాదాపు 250మంది వరకు వరదల్లో తప్పిపోయారు. రెస్క్యూ టీంల సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి.

# చరిత్రలో తొలిసారిగా... 25 వేలకు ఎగువన ముగిసిన నిఫ్టీ




భారత స్టాక్ మార్కెట్ సూచీలు నేడు కూడా దూసుకెళ్లాయి. మరోమారు జీవనకాల గరిష్ఠాలను తాకాయి. మార్కెట్లో సానుకూల పవనాలు వీచిన నేపథ్యంలో... చరిత్రలో తొలిసారిగా నిఫ్టీ 25 వేలకు ఎగువన ముగిసింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి నిఫ్టీ 59 పాయింట్ల లాభంతో 25,010 వద్ద స్థిరపడింది. అటు, సెన్సెక్స్ 126 పాయింట్ల వృద్ధితో 81,867 వద్ద ముగిసింది. ఇవాళ ఉదయం ట్రేడింగ్ లాభాలతో ప్రారంభమైంది. దాంతో ఆరంభంలోనే సెన్సెక్స్, నిఫ్టీ జీవనకాల గరిష్ఠాలను అందుకున్నాయి. సెన్సెక్స్ 82,129... నిఫ్టీ 25,078 వద్ద కొనసాగాయి.ఇక, పవర్ గ్రిడ్, ఎన్టీపీసీ, హెచ్ డీఎఫ్ సీ బ్యాంక్, నెస్లే, మారుతి సుజుకి, రిలయన్స్, భారతి ఎయిర్ టెల్, జేఎస్ డబ్ల్యూ స్టీల్, అల్ట్రాటెక్ సిమెంట్ లాభాలు ఆర్జించాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా స్టీల్, బజాజ్ ఫిన్ సర్వ్, ఎస్బీఐ, ఎల్ అండ్ టీ, టాటా మోటార్స్ గణనీయంగా నష్టాలు చవిచూశాయి.

# జులై 30న కేరళకు రెడ్ అలర్ట్ జారీ చేశాం: ఐఎండీ చీఫ్ మహాపాత్ర

**వర్షాలకు సంబంధించి ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేసినట్లు వెల్లడి**

**ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లకూ హెచ్చరికలు జారీ చేశామన్న ఐఎండీ**

**వాయనాడ్ ఘటనపై అమిత్ షా వర్సెస్ విజయన్ నేపథ్యంలో ప్రకటన**




కేరళకు జులై 30 తెల్లవారుజామున రెడ్ అలర్ట్‌ను ప్రకటించామని ఐఎండీ చీఫ్ మృత్యుంజయ మహాపాత్ర తెలిపారు. భారత వాతావరణ విభాగం (ఐఎండీ) వర్షాలకు సంబంధించి ఎప్పటికప్పుడు క్రమపద్ధతిలో సూచనలు... హెచ్చరికలు జారీ చేస్తూనే ఉందన్నారు. జులై 30న రెడ్ అలర్ట్ జారీ చేశామని, అదే రోజు కొండచరియలు విరిగిపడ్డాయన్నారు. ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లకూ హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిపారు.భారీ వర్షాల కారణంగా వాయనాడ్‌లో ప్రకృతి వైపరీత్యం సంభవించే అవకాశముందని కేంద్రం హెచ్చరించినా కేరళ ప్రభుత్వం పట్టించుకోలేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా నిన్న (జూలై 31) ఆవేదన వ్యక్తం చేశారు. జులై 30 ఉదయం వాయనాడ్ జిల్లాలో భారీ వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడి 200 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. వాయనాడ్‌లో ప్రకృతి వైపరీత్యంపై కేంద్రం ముందే హెచ్చరించినట్లు అమిత్ షా తెలిపారు. అయితే వాతావరణ శాఖ కేవలం ఆరెంజ్ అలర్ట్ మాత్రమే జారీ చేసిందని సీఎం విజయన్ అన్నారు. ఈ నేపథ్యంలో ఐఎండీ చీఫ్ వివరణ ఇచ్చారు.

# లెబనాన్‌ను వీడండి... భారత్ నుంచి ఇక్కడికి ఎవరూ రాకండి: రాయబార కార్యాలయం హెచ్చరిక

**అత్యవసరంగా లెబనాన్‌లో ఉండాల్సి వస్తే జాగ్రత్తగా ఉండాలని సూచన**

**పశ్చిమాసియా తాజా పరిస్థితుల నేపథ్యంలో హెచ్చరికలు**

**అవసరమైతే బీరుట్‌లోని భారత రాయబార కార్యాలయాన్ని సంప్రదించాలని సూచన**



లెబనాన్ పర్యటనకు రావొద్దంటూ అక్కడి భారత రాయబార కార్యాలయం నేడు భారత పౌరులకు హెచ్చరిక జారీ చేసింది. భారతీయులు ఎవరూ ఈ దేశానికి రావొద్దని సూచించింది. అలాగే లెబనాన్‌లో ఉన్న భారతీయులు కూడా వెళ్లిపోవాలని పేర్కొంది. తప్పనిసరి పరిస్థితుల్లో ఇక్కడే ఉండాల్సిన పరిస్థితి వస్తే, అప్రమత్తంగా ఉండాలని పేర్కొంది. పశ్చిమాసియాలో తాజా పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని ఈ హెచ్చరికలు జారీ చేసింది.తదుపరి ప్రకటన వచ్చే వరకు భారతీయులు ఎవరూ లెబనాన్‌కు రావొద్దని పేర్కొంది. ఏదైనా అవసరమైతే %ఎశీఅం.ఎవఱతీబఏఎము.స్త్రశీజ.ఱఅ% ఈమెయిల్ ఐడీ ద్వారా లేదా ఎమర్జెన్సీ ఫోన్ నంబర్ o96176860128 ద్వారా బీరుట్‌లోని భారత రాయబార కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించింది.

# స్మితా సబర్వాల్‌ను తొలగించాలంటూ హైదరాబాద్‌లో నిరసన



ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ దివ్యాంగులను అవమానించారని, ఆమెను వెంటనే తొలగించాలని, అరెస్ట్ కూడా చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత దివ్యాంగుల హక్కుల వేదిక హైదరాబాదులో నిరసన కార్యక్రమం నిర్వహించింది. లోయర్ ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ అధ్యక్షుడు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.స్మితా సబర్వాల్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి వెంటనే స్మితా సబర్వాల్‌కు నోటీసులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే తాము పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు.

# రియల్ జేమ్స్ బాండ్.. ప్రపంచాన్ని తనవైపు తిప్పుకున్న టర్కీ షూటర్




ప్రతిష్టాత్మక ఒలింపిక్ క్రీడల్లో పతకం సాధించాలని క్రీడాకారులు ఎన్నో కలలు కంటుంటారు. అందుకోసం ఏళ్ల తరబడి రాత్రింబవళ్లు శ్రమిస్తుంటారు. చివరకూ ఆ అవకాశం వచ్చిన.. విశ్వవేదికపై తీవ్ర ఒత్తిడిలో సత్తా చాటలేక వెనుదిరిగుతుంటారు. కానీ, ఓ షూటర్ నీళ్లు తాగినంత సులువుగా పతకాన్ని ఎగరేసుకుపోయాడు. జాతరలో బెలూన్లు కాల్చినంత ఈజీగా లక్ష్యానికి తూటా గురిపెట్టి.. మెడల్ కొల్లగొట్టాడు. అతని పేరు యూసఫ్ డికెక్. టర్కీకి చెందిన ఈ 51 ఏళ్ల షూటర్ పారిస్ ఒలింపిక్స్‌లో సిల్వర్ మెడల్ సాధించాడు. మిక్స్‌డ్ ఎయిర్ పిస్టల్ విభాగంలో పతకం గెలుచుకున్నాడు. దాంతో, అతని పేరు ప్రపంచమంతటా మార్మోగుతోంది.

ఒలింపిక్స్ లాంటి మెగాక్రీడల షూటింగ్ పోటీల్లో పాల్గొనే షూటర్లు ప్రత్యేకంగా రూపొందించిన కళ్లద్దాలు, చెవి ప్రొటెక్టర్లు ధరిస్తుంటారు. వీటిని ధరించడం వల్ల తుపాకీని గురి పెట్టిన సమయంలో కంటి చూపు బ్లర్ కాకుండా ఉండటంతో పాటు.. బుల్లెట్, ఇతర శబ్దాల కారణంగా ఫోకస్ దెబ్బతినకుండా ఉంటుంది. అంతేకాదు, ముందస్తుగా మనస్సు ప్రాంశాంతంగా ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకుంటారు. అయితే, టర్కీకి చెందిన 51 ఏళ్ల యూసుఫ్ డికెక్ మాత్రం.. స్పెషలైజ్డ్ లెన్స్, ఐ కవర్, ఇయర్ ప్రొటెక్షన్.. ఇవేవీ లేకుండా లక్ష్యాన్ని గురి తప్పకుండా కాల్చాడు. ఎంతో సింపుల్‌గా, ఓ చేతిని జేబులో పెట్టుకొని చాలా రిలాక్స్‌డ్‌గా తూటాలు పేల్చి రజత పతకం సాధించాడు.

**తీవ్ర ఒత్తిడిలోనూ ఎంతో ప్రశాంతంగా**

నిజానికి ఫైనల్లో సెర్బియాకు చెందిన డమీర్ మికెక్, జొరానా అరునోవిక్ జోడీ నుంచి టర్కీ జంట డికెక్, టర్హాన్ గట్టి పోటీ ఎదురైంది. అంత ఒత్తిడిలోనూ డికెక్ చాలా ప్రశాంతంగా కనిపించాడు. టర్హాన్‌తో కలిసి రజత పతకాన్ని ఒడిసి పట్టాడు. ఒలింపిక్స్‌లో షూటింగ్ విభాగంలో టర్కీకి ఇదే తొలి మెడల్ ఇదే కావడం గమనార్హం. 51 ఏళ్ల ఈ టర్కీ షూటర్ డెడికేషన్‌ని నెటిజన్లు అనితర సాధ్యమని ప్రశంసిస్తున్నారు. డికెక్.. ఓ గూఢచారి అని సరదాగా కామెంట్లు చేస్తున్నారు.

**ఐదోసారి..**

డికెక్ ఒలింపిక్స్‌లో పాల్గొనడం ఇది ఐదోసారి. 2008 బీజింగ్ ఒలింపిక్స్‌లో తొలిసారి బరిలోకి దిగిన యూసుఫ్.. గత నాలుగు పర్యాయాల్లో ఒక్క పతకాన్ని సాధించలేకపోయాడు. కానీ ఈసారి మాత్రం ఒలింపిక్ మెడల్ తన ఖాతాలో వేసుకున్నాడు. అయితే, 20 ఏళ్ల తన షూటింగ్ కెరీర్‌లో ఐఎస్ఎస్ఎఫ్ వరల్డ్ ఛాంపియన్‌షిప్స్, ఐఎస్ఎస్ఎఫ్ వరల్డ్ కప్, యూరోపియన్ ఛాంపియన్‌షిప్స్, యూరోపియన్ గేమ్స్‌లో అనేక గోల్డ్ మెడల్స్ సాధించాడు.

# పారిస్ ఒలింపిక్స్ లో భారత్ కు మూడో కాంస్యం... ఇది కూడా షూటింగ్ లోనే!

**పురుషుల 50మీ ఎయిర్ రైఫిల్ ఈవెంట్లో భారత్ కు పతకం**

**మూడో స్థానంలో నిలిచిన స్వప్నిల్ కుశాలే**

**ఇప్పటికే షూటింగ్ క్రీడాంశంలో రెండు కాంస్యాలు**

**స్వప్నిల్ ను అభినందించిన ప్రధాని మోదీ**




పారిస్ ఒలింపిక్స్ లో భారత్ కు మరో పతకం లభించింది. పురుషుల 50 మీటర్ల ఎయిర్ రైఫిల్ 3 పొజిషన్ విభాగంలో భారత షూటర్ స్వప్నిల్ కాంస్యం సాధించాడు. ఈ ఒలింపిక్స్ లో ఇది భారత్ కు మూడో కాంస్యం. ఇది కూడా షూటింగ్ క్రీడాంశంలోనే లభించడం విశేషం. మహిళల 10మీ ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత, టీమ్ ఈవెంట్లలో మను బాకర్ ఇప్పటికే రెండు కాంస్యాలు కైవసం చేసుకోవడం తెలిసిందే. నేడు 8 మంది షూటర్లతో జరిగిన 50 మీటర్ల ఎయిర్ రైఫిల్ 3పీ ఫైనల్ ఈవెంట్ లో స్వప్నిల్ కుశాలే 451.4 పాయింట్లు సాధించి మూడో స్థానంలో నిలిచాడు. 28 ఏళ్ల స్వప్నిల్ కుశాలేకు ఒలింపిక్స్ లో ఇదే తొలి పతకం. పారిస్ ఒలింపిక్స్ లో భారత్ కు పతకం అందించిన స్వప్నిల్ ను ప్రధాని నరేంద్ర మోదీ అభినందించారు. ఈ విజయం ప్రతి భారతీయుడిలోనూ ఆనందాన్ని నింపిందని పేర్కొన్నారు.

కాగా, తెలంగాణ అమ్మాయి నిఖత్ జరీన్ బాక్సింగ్ ఈవెంట్ లో ఓటమిపాలైంది. మహిళల 50 కిలోల కేటగిరీలో నిఖత్ జరీన్... చైనా బాక్సర్ యు వూ చేతిలో పరాజయం చవిచూసింది.

# ప్రీ క్వార్టర్స్‌లో సింధుకు కఠిన ప్రత్యర్థి.. మ్యాచ్ ఎప్పుడు, ఎక్కడ చూడాలంటే..?




పారిస్ ఒలింపిక్స్ భారత బ్యాడ్మింటన్ స్టార్ ప్లేయర్ పీవీ సింధు ప్రీ క్వార్టర్స్ చేరుకున్న సంగతి తెలిసిందే. దీంతో సింధు తన కెరీర్‌లో వరుసగా మూడోసారి ఒలింపిక్స్‌లో నాకౌట్ దశకు చేరుకుంది. తొలి రౌండ్ లో మాల్దీవులకు చెందిన ఫాతిమత్ నబాహా అబ్దుల్ రజాక్‌ను 21-9, 21-6తో వరుస సెట్లలో ఓడించిన సింధు.. రెండో రౌండ్ లో 21-5, 21-10తో ఎస్టోనియాకు చెందిన క్రిస్టిన్ కుబాను వరుస గేమ్‌లలో ఓడించి నాకౌట్ రౌండ్ (రౌండ్ ఆఫ్ 16)కు చేరుకుంది. ఏకపక్షంగా సాగిన ఈ మ్యాచ్‌ను కేవలం 34 నిమిషాల్లోనే ముగించింది.

తొలి రెండు మ్యాచ్ లను సునాయాసంగా గెలిచిన సింధుకు ప్రీ క్వార్టర్ ఫైనల్స్ లో మాత్రం కఠిన ప్రత్యర్థి ఎదురు కానుంది. చైనాకు చెందిన 9వ ర్యాంకర్ హీ బింగ్ జియావోతో ఆమె తలపడనుంది. సింధు కన్నా ర్యాంకింగ్స్ లో మెరుగ్గా ఉన్న చైనా ప్లేయర్ ను ఎదుర్కొని మ్యాచ్ గెలవడం ఈ తెలుగు ప్లేయర్ కు పెద్ద సవాలుగా మారింది. అయితే చివరిసారిగా జరిగిన టోక్యో ఒలింపిక్స్ లో సింధు విజయం సాధించడం విశేషం. కాంస్యం కోసం జరిగిన ఈ పోరులో సింధు 21-13, 21-15తో బింగ్ జియావోను ఓడించింది.

హెడ్-టు-హెడ్ రికార్డ్‌లో 9-11తో బింగ్జియావోపై భారత షట్లర్ వెనుకంజలో ఉంది. పివి సింధు, హే బింగ్ జియావోల మధ్య రౌండ్ ఆఫ్ 16 మ్యాచ్ గురువారం (ఆగస్టు 1వ తేదీ) పోర్టే డి లా చాపెల్లె ఎరీనాలో జరగాల్సి ఉంది. భారత కాలమాన ప్రకారం రాత్రి 10:00 గంటలకు మ్యాచ్ ప్రారంభమవుతుంది. ఈ మ్యాచ్ స్పోర్ట్స్ 18 ఛానెల్‌లలో ప్రత్యక్ష ప్రసారమవుతుంది. జియో సినిమా యాప్ వెబ్‌సైట్‌లోనూ అందుబాటులో ఉంటుంది.

# బుట్టబొమ్మలో మార్పు తెలిసేదప్పుడే?




ఎట్టకేలకు బుట్టబొమ్మ పూజాహెగ్డే టాలీవుడ్ లో మళ్లీ రెండేళ్ల తర్వాత కంబ్యాక్ షురూ చేసింది. యువ సామ్రాట్ నాగచైతన్యతో మరో సినిమా చేసే అవకాశం అందుకుంది. టాలీవుడ్ లో కెరీర్ పీక్స్ లో ఉండగా అమ్మడు బాలీవుడ్ కి వెళ్లింది. ఆరంభం ఎలా బెడిసి కొట్టింది కంబ్యాక్ కూడా అలాగే తేడా కొట్టింది. సరైన హిట్లు లేకపోవడంతో డీలా పడాల్సి వచ్చింది. ఈ క్రమంలోనే మళ్లీ తెలుగు ప్రయత్నాలు మొదలు పెట్టడం అవకాశాలు వచ్చినట్లు రావడం చేజారడం జరిగింది. ఎలాగూ చివరికి నాగచైతన్య సరసన ఛాన్స్ అందుకోగల్గింది.

అవకాశం ఒక్కసారి రావడమే కష్టం.. కానీ బుట్టబొమ్మకి ఎక్కడో సుడి ఉండి మళ్లీ రాగలిగింది. కానీ ఈసారి మునుపటి అంత ఈజీగా ఉండదు. ఇప్పటికే హీరోయిన్ల మధ్య తీవ్రమైన పోటీ కనిపిస్తుంది. అందులోనూ మాలీవుడ్ భామల దూకుడు తట్టుకుని నిలబడటం ఆషామాషీ కాదు. నేచురల్ పెర్ఫార్మెన్స్ తో దుమ్ముదులిపేస్తున్నారు. దీంతో దర్శక-హీరోలు సౌత్ భామలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇంత టఫ్ ఫైట్ మధ్య బుట్టబొమ్మ నిలవాలంటే? అందుకు తగ్గట్టు పనిచేయాల్సిందే.

తనని తాను అన్ని రకాలు మార్చుకోవాల్సిన అవసరం అంతే ఉందంటోంది ఇండస్ట్రీ. గతంలో ఈ అమ్మడిపై కొన్ని రకాల ఆరోపణలు తెరపైకి వచ్చిన సంగతి తెలిసిందే. కోలీవుడ్ లో ఓ నిర్మాత అయితే బహిరంగంగానే పద్దతి మారాలన్నారు. షూటింగ్ సెట్స్ కి అదనంగా స్టాఫ్ ని తీసుకొస్తుందని..వాళ్ల బాధ్యతలు కూడా నిర్మాతలే మోయాల్సి వస్తోందని... పారితోషికం హీరోయిన్ ఖర్చులు కాకుండా ఈ ఎక్స్ ట్రాలు ఏంటని మండిపడ్డారు. ఇక టాలీవుడ్ నుంచి ఓసినిమా విషయంలో వివాదంలోనూ ఇరుక్కుంది. అనివార్య కారణాలతో షూటింగ్ డిలే అవ్వడంతో అదనంగా డేట్లు కేటాయించడంలో నిర్మాతల్ని ఇబ్బంది పెట్టిందని ఆరోపణలొచ్చాయి. అవన్నీ ప్రచార సమయంలో బయట పడ్డాయి. ఆ సినిమా ప్రచారం కూడా తూతూ గా కానిచ్చేసింది వెళ్లిపోయి నట్లు సోషల్ మీడియా కథనాలు అంతే వెడెక్కించాయి. ఇలా అమ్మడిపై కొంత నెగిటివిటీ అయితే ఉంది. కంబ్యాక్ నేపథ్యంలో వాటిని తొలగించుకోవాల్సిన అవసరం అంతే ఉందంటున్నారు. మునుపటిలా ఇప్పుడు చలామణి కుదరదని, నిర్మాతల కండీషన్లకు కట్టుబడి ఉండాల్సిన అవసరం ఉందంటున్నారు. మరి బుట్టబొమ్మలో మార్పు ఏ మేర వచ్చిందో? సెట్స్ కి వెళ్లిన తర్వాత తెలుస్తుంది.



**రాశి ఖన్నా తన ఆన్-సెట్ స్నాప్‌లతో తమన్నాతో ఉష్ణోగ్రతను పెంచింది**



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com